# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఆత్మీయ వీడ్కోలు



– వికారాబాద్ ప్రతినిధి, మార్చి 28(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బదిలీ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వక్తలు కలెక్టర్ సేవలను ప్రశంసిస్తూ, వారి నాయకత్వంలో జిల్లా లో సాధించిన అభివృద్ధిని కొనియాడారు. ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనలో ఆయన కృషి విశేషమని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 24 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





# నీటి యుద్ధాలు రాకముందే..
# మేల్కొందాం

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- జలవనరుల పరిరక్షణ అందరి బాధ్యత
- నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ వేగవంతం
- జేఎన్‌టీయూలో ఘనంగా వరల్డ్ వాటర్ డే వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు (ఆయిల్) కోసం యుద్ధాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు వచ్చే ప్రమాదం ఉందని, ఆ పరిస్థితి రాకముందే మనం మేల్కోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. సోమవారం జేఎన్‌టీయూలో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమేటిక్స్ - హైదరాబాద్ చాప్టర్, ఓపెన్ జియోస్పేషియల్ కన్సార్టియం సంయుక్తంగా నిర్వహించిన 'వరల్డ్ వాటర్ డే' ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పెరుగుతున్న జనాభా..మాయమవుతున్న చెరువులు..**

నగర జనాభా 2050 నాటికి 3 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్లుగా జలవనరులను కాపాడుకోవాలని రంగనాథ్ కోరారు.

# మత్తు పదార్థాల జోలికి పోవొద్దు... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు




# సర్వర్లు డౌన్.. నిలిచిన రిజిస్ట్రేషన్లు

## సర్వర్లు పనిచేయకపోవడంతో ఎస్ఆర్ఓ కార్యాలయం ముందు వేచి ఉన్న వినియోగదారులు




బోయినపల్లి, మార్చి 24. (ప్రజా జ్యోతి): సాంకేతిక లోపాల కారణంగా బోయినపల్లి, మారేడుపల్లి ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు (ఎస్ఆర్ఓ)తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు మంగళవారం డౌన్ అయ్యాయి. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా స్థంభించింది.రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ప్రధాన సర్వర్ పనిచేయకపోవడంతో స్లాట్ బుకింగ్, చలానాలు చెల్లింపు, భూ బదలాయింపు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ వంటి సేవలు నిలిచిపోయాయి.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: ఎమ్మెల్యే శ్రీ గణేష్



-ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

బోయినపల్లి, మార్చి 24. (ప్రజా జ్యోతి): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాలనీ వాసులు, పోలీస్

# బీటీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన :మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1 కాలనీలో జరుగుతున్న బిటి రోడ్ నిర్మాణం పనులను బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ,నాణ్యత పరిమాణాలతో పనులను నిర్వహించాలని మరియు కాలనీలలో ఏ సమస్యలైనా సరే తమ దృష్టికి తీసుకొస్తే సకాలంలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రావు, శ్రీనివాస్ రావు ,మాణిక్ ప్రభు మరియు బిజెపి పార్టీ బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# సర్వర్లు డౌన్.. నిలిచిన రిజిస్ట్రేషన్లు

### సర్వర్లు పనిచేయకపోవడంతో ఎస్ఆర్ఓ కార్యాలయం ముందు వేచి ఉన్న వినియోగదారులు




**బోయినపల్లి, మార్చి 24. (ప్రజా జ్యోతి):** సాంకేతిక లోపాల కారణంగా బోయినపల్లి, మారేడుపల్లి ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు (ఎస్ఆర్ఓ)తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు మంగళవారం డౌన్ అయ్యాయి. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా స్థంభించింది. రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ప్రధాన సర్వర్ పనిచేయకపోవడంతో స్లాట్ బుకింగ్, చలానాలు చెల్లింపు, భూ బదలాయింపు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ వంటి సేవలు నిలిచిపోయాయి. ముందుగా స్లాట్ బుక్ చేసుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటైన భూముల రిజిస్ట్రేషన్ సేవలు ఆగిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కార్యకలాపాలు అంతరాయం కలిగాయి. ఉదయం నుంచి వేచి ఉన్న కొంతమంది వినియోగదారులు ఓపిక కోల్పోయి మధ్యాహ్నానికి వెనుదిరిగారు. అయితే మధ్యాహ్నం 2 గంటల తరువాత సర్వర్లు యథావిధిగా పనిచేయడం ప్రారంభించాయి. దీంతో మధ్యాహ్నం స్లాట్ బుక్ చేసుకున్నవారు సాయంత్రం వరకు వేచి ఉండి తమ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి మారేడుపల్లి సబ్ రిజిస్ట్రార్ షేక్ చంద్ పాషా మాట్లాడుతూ, "ఎంత సమయం పట్టినా ఈరోజు జరగాల్సిన అన్ని రిజిస్ట్రేషన్లను పూర్తి చేసి వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

## గోపీనగర్ ఈద్గా భూమి ఆక్రమణదారులపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

**- జీహెచ్ఎంసీ ప్రజావాణిలో కమిషనర్, తహసీల్దార్ లకు వినతి**

**- హిందూ-ముస్లిం కమిటీలు, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఫిర్యాదు**



**శేరిలింగంపల్లి,మార్చి 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపీనగర్ కాలనీలో గల ఈద్గా భూమిని అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మోతీ మసీద్ ఈద్గా కమిటీ మరియు జనచైతన్య ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌కు, అలాగే శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ (డిప్యూటీ కలెక్టర్) కు వారు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ? ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 64/1 లో దశాబ్దాలుగా ముస్లిం కమ్యూనిటీ ఆధీనంలో ఉన్న ఈద్గా భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈద్గా వెనుక భాగంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, దీనివల్ల స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలగడమే కాకుండా శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీ వాసులు పేర్కొన్నారు. 1973 నుండి ఉన్న రికార్డుల ప్రకారం ఈ భూమి ఈద్గా ఆధీనంలో ఉందని, శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన (స్థల పరిశీలన ) చేసి,కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి. ? ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణల నుండి ఈద్గా స్థలాన్ని కాపాడాలి. ఈ కార్యక్రమంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాజర్ఘాట్ రమేష్, మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జాకీర్ అహ్మద్, నెహ్రూనగర్ నూరానీ మసీద్ అధ్యక్షులు గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ మరియు బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీల సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

**– అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు**

**–ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం కానున్న కమిటీ**

**శేరిలింగంపల్లి,మార్చి 24 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని ఎఫ్ డీసీ బోర్డు రూమ్లో మంగళవారం రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ – స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ) సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,సమాచార–పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో–చైర్పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు.





# రామనవమి వేడుకలకు సిద్ధమైన తాడ్ బండ్ దేవాలయం





**బోయినపల్లి , మార్చి 24.(ప్రజా జ్యోతి):** శ్రీ రామనవమి వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరిధిలోని తాడ్ బంధు దేవాలయం, బోయినపల్లి కంసారి బంజారా ప్రాంతంలోని పురాతన రామాలయాలు శోభాయమానంగా సిద్ధమవుతున్నాయి. తాడ్ బండ్ సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని లోపల, బయట రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో, తోరణాలతో అందంగా అలంకరిస్తున్నారు. ప్రధాన ద్వారం వద్ద భారీ కటౌట్లు ఏర్పాటు చేసి భక్తులకు ప్రత్యేక స్వాగతం పలకనున్నారు. వేడుకలకు భారీగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో క్యూ లైన్లు, తాగునీటి సదుపాయాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని లక్ష్యం**

**ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు. మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుందని అన్నారు. మూడు విడతల్లో రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించ్చిందని తెలియచేసారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ల్యాప్‌టాప్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఫిన్ కర్వ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఆగ్మాంట్ ఆధ్వర్యంలో ఆదర్శ ఫౌండేషన్‌లోని అనాధ బాలురు, బాలికలకు సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఆరు ల్యాప్‌టాప్స్ మరియు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ఎంతో ఆనందదాయకమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సాయి కుమార్ రెడ్డి, శ్యామ్ సుందర్, ఆదర్శ ఫౌండేషన్ ఇంచార్జ్ ప్రదీప్, నాయకులు నరేందర్ రెడ్డి, జలంధర్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు



**శేరిలింగంపల్లి,మార్చ్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో మసీద్ బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో,పార్టీ నాయకులు విజయ్, ప్రకాష్,రవి కుమార్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పార్టీ సిద్ధాంతాలను విశ్వసించి బీజేపీలో చేరడం సంతోషకరమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలపరచడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... దేశ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి పనిచేస్తూ, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,సారా రాము, గుండె సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు

### - వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ల పంపిణీ



**చేవెళ్ల, మార్చి 24(ప్రజా జ్యోతి):** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా చేవెళ్లలో డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా షాబాద్ రైతు ఫుడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు రాయితీపై అగ్రికల్చర్ డ్రోన్‌ను జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతులకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. డ్రోన్ సాంకేతికతతో ఎరువులు, పురుగుమందులను సమర్థవంతంగా, తక్కువ సమయంలో పిచికారీ చేయవచ్చని పేర్కొన్నారు. దీని ద్వారా రైతుల ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవడంతో పాటు పంటల దిగుబడులు కూడా పెరుగుతాయని వివరించారు. రైతులు ఈ విధమైన ఆధునిక పరికరాలను వినియోగించి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, శంకర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, రైతులు, వ్యవసాయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల జోలికి పోవొద్దు... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### - విద్యార్థులకు సూచించిన జగద్గిరిగుట్ట సి ఐ వెంకటేష్




**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** మత్తు పదార్థాల పట్ల చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. స్థానిక రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో జగ్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిస అవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపం కాలుతుందని తెలిసి దానిని ఎవరు ముట్టుకోబోరని, అదేవిధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోవద్దని సూచించారు. సొసైటీలో నకిలీ వస్తువులు ఏ విధంగా అయితే లభ్యమవుతున్నాయో అదే స్థాయిలో మత్తు పదార్థాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని నియంత్రించడంలో పోలీస్ శాఖ కట్టు దిట్టమైన చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలిసిన వ్యక్తులైన, తెలియని వ్యక్తులైన తమ పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాలికలకు రక్షణ కోసం షీ టీం లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావానికి అస్సలు గురి కావద్దని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూచించిన విధంగా సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ తెలిపారు. విద్యార్థులు సొసైటీ పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఎవరైనా అపాయంలో ఉంటే వారికి తప్పకుండా సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు, వ్యాపారస్తులు

### చెత్త కుప్పలతో నిండిపోయిన బోయినపల్లి మార్కెట్ యార్డ్ ప్రాంగణం
### నిరసన చేస్తున్న సంఘాలతో మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద్ బాబు



**బోయినపల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి):** దేశంలోనే అతి పెద్ద మార్కెట్ యార్డులలో ఒకటైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బోయినపల్లి మార్కెట్ యార్డులో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోవడంతో హమాలీలు, వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హమాలీ సంఘాలు, వ్యాపారస్తుల సంఘాలు మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు టి.ఎన్. శ్రీనివాస్, మార్కెట్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమా దేవేందర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత రెండు నెలలుగా మార్కెట్ యార్డ్‌లో చెత్త గుట్టలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని అన్నారు. దీంతో హమాలీలు, రైతులు, వ్యాపారస్తులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త సమస్య వల్ల కొనుగోలుదారులు కూడా మార్కెట్‌కు రావడం తగ్గిందని తెలిపారు. అనేకసార్లు అధికారులకు, పాలకవర్గానికి సమస్యను తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్య పరిష్కారం చేయకపోతే పన్నులు చెల్లించబోమని హెచ్చరించారు. వెంటనే చెత్త తొలగించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ నిరసనలో సుమారు 200 మంది పాల్గొన్నారు. మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఈ మార్కెట్ యార్డ్ ప్రాధాన్యతను ప్రస్తావించారని గుర్తుచేశారు. అలాంటి యార్డులో చెత్త పేరుకుపోవడం దురదృష్టకరమని అన్నారు.

**. నిధుల కొరతతో ఆలస్యం: చైర్మన్ ఆనంద్ బాబు**

మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. వ్యాపారస్తులు, హమాలీలు చేసిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్నామని చెప్పారు. తన సొంత నిధులతో కూడా చెత్త తొలగింపు పనులు చేపడుతున్నామని, అయితే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కొరత కారణంగా ఆలస్యం జరుగుతోందని వివరించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ వెంకటేశం కూడా మాట్లాడుతూ, నిధుల కొరత కారణంగా సమస్యలు తలెత్తాయని, త్వరలోనే పరిష్కారం సాధిస్తామని తెలిపారు.

## శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం

### - ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న బైకు, వ్యక్తి మృతి

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు

**రాజేంద్రనగర్, మార్చి 24 (ప్రజా జ్యోతి)** రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎంను బైక్ ఢీకొని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద చోటు చేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నల్లకుంట విజయనగర్ కాలనీకి చెందిన తరుణ్ కుమార్ (23) అనే యువకుడు కెటిఎమ్ (టీజీ 08 ఎ= 1817) గల బైకుపై శంషాబాద్ వైపు నుండి షాద్నగర్ వైపు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ వద్ద హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో ఆగిఉన్న (వీఎ 14 +ఖ 6650) డీసీఎంను తరుణ్ కుమార్ వెనకాల నుంచి ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపరాదని నిబంధనలు ఉన్న డీసీఎం డ్రైవర్ శివాజీ బోస్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా రోడ్డుపై డీసీఎం నిలపడం వల్లే తన కొడుకు మృతి చెందాలని డీసీఎం డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి శైలజ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముసాపేట్ నివాసానికి ఆర్థిక సహాయం

### -టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ముసాపేట్‌కు చెందిన మంగళగిరి చక్రధర్ తీవ్ర అనారోగ్యానికి గురై పేరాలసిస్ సమస్యతో బాధపడుతూ నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు సహాయం అందించేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించిన చక్రధర్ కుటుంబ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంగళగిరి చక్రధర్ వైద్య చికిత్స కోసం రూ. 60,000/- (అక్షరాల అరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ చెక్కును బండి రమేష్ చేతుల మీదుగా కూకట్ పల్లి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చక్రధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చక్రధర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాయి బాబు, సాయి తులసి, సాయి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, స్థానిక నాయకుల సహకారం బాధితులకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తున్నాయి.

# ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను చెత్తబుట్టలో వేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి):** మసీద్ బండ డివిజన్ పరిధిలోని కాంతివనం కాలనీ మూలమలుపు వైన్స్ కు ఎదురుగా గతంలోనే అధికారులను ప్రలోభ పెట్టి అక్రమ నిర్మాణాన్ని ఐదు అంతస్తులు నిర్మించాడు వ్యాపార నిమిత్తమై ఇట్టి పాత భవనం పైన మళ్లీ మరో రెండంతస్తులు వేస్తున్నాడని ప్రజల ఇబ్బందుల ను ఆలోచన చేసి గత నెల 16 02 2026 సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది కానీ అధికారులు కనీసం ఫిర్యాదులను పరిశీలించడం లేదు. మళ్ళీ 23 02 2026 సోమవారం ప్రజావాణిలో జిహెచ్ఎంసి లో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా గాని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోలేదు ఇప్పుడు దాదాపు నెల 15 రోజులు అయిపోయింది భవన నిర్మాణదారుడు మరో రెండు అదనపు అంతస్తులు వేసి చుట్టూ గ్లాసులు పెట్టి నాడు ఇలా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజావాణిని అపహాస్యం చేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ఏసిపి వెంకటరమణ టిపిఎస్ అక్బర్ ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు. ఇక్కడ ప్రతిరోజు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఎందుకంటే ఇట్టి భవనము వ్యాపార నిమిత్తమై కట్టినారు ముందే అనుమతులు లేకుండా సెల్లార్ కూడా ఉంది ప్రతి అంతస్తులో బ్యాంకులు వ్యాపార నిమిత్తం పెద్దపెద్ద దుకాణాలు ఉన్నవి వీటికి సంబంధించిన వాహనాలను నిలపడానికి స్థలము లేదు కావున వెంటనే పార్కింగ్ కోసం ఏర్పాటు చేసినటువంటి అంతస్తులో దుకాణ సముదాయాలను తీసివేసి పార్కింగ్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు విధులను నిర్వహించాలని నిరంతరం ప్రజల క్షేమం కోసం ఆలోచించే మీ మిద్దెల మల్లారెడ్డి

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: ఎమ్మెల్యే శ్రీ గణేష్

### -ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయినపల్లి, మార్చి 24. (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాలనీ




వాసులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీ అసోసియేషన్ సభ్యులు సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సీసీ కెమెరాలు నేరాలు జరగకుండా నిరోధించడమే కాకుండా, నేరాలు జరిగినప్పుడు నేరస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సాయి ప్రకాష్, జనరల్ సెక్రటరీ సుకుమార్, కోశాధికారి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, గౌరీ శంకర్, అరవింద్ యాదవ్, వైష్ణవి యాదవ్, నందికంటి రవి, అరుణ్ యాదవ్, నర్సింగరావు, బాబూరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓను కలిసిన సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి

**చేవెళ్ల, మార్చి 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డిని చన్‌వెల్లి గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ భేటీలో గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించినట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తామని ఆర్డీవో పేర్కొన్నారు.



# శ్రీ రామ నవమి మహోత్సవాలకు బండి రమేష్‌కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేత



**బాలానగర్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ శ్రీ హరి హార క్షేత్ర దేవస్థానంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ రామనవమి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కార్యాలయానికి ఆలయ కమిటీ సభ్యులు, భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కలిసి వెళ్లి, వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే శ్రీ రామ నవమి పర్వదినాన జరిగే ప్రత్యేక పూజలు, కార్యక్రమాల్లో పాల్గొని దేవస్థానానికి ఆశీస్సులు అందించవలసిందిగా వినమ్రంగా కోరారు. ఈ ఆహ్వానాన్ని బండి రమేష్ సానుకూలంగా స్వీకరించి, కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూర్తి, వెంకటపతి రాజు, నాగేంద్రబాబు, బిక్షపతి గౌడ్, అలాగే భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, నాగేశ్వరరావు, పి. వెంకటేశు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో జరిగే శ్రీ రామ నవమి మహోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా, ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,మార్చ్ 24 (ప్రజాజ్యోతి):** చందానగర్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ సామాజిక సేవకులు మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు చందానగర్‌లోని ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, భోజన కార్యక్రమంలో పాల్గొని, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ... మిరియాల రాఘవరావు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ,కుల మతాలకు అతీతంగా సేవలందిస్తూ,అందరి మనసులను గెలుచుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సేవా భావంతో ముందుండే ఆయనకు మరెన్నో జన్మదినాలు ఆనందంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మిరియాల ప్రీతం ని కూడా పలువురు ప్రశంసించారు. యువ నాయకుడిగా ఆయన చూపుతున్న చొరవ,ప్రజల పట్ల చూపుతున్న అభిమానం, సేవా తపన అభినందనీయమని తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవుతున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు పాల్గొని, మిరియాల రాఘవరావు సేవలను కొనియాడారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, సొందాస్,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ సర్పంచుల అధ్యక్షుడు రామ్మోహన్,రఘునందన్ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు, మహిళా సంఘాల నాయకులు,ఇతర ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు ఆమోదం

### -చేవెళ్లలో న్యాయవాదుల సంబరాలు



**చేవెళ్ల మార్చి 24(ప్రజా జ్యోతి):** తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో చేవెళ్లలో న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు. చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు. న్యాయవాదులు మాట్లాడుతూ... న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యల నేపథ్యంలో ప్రత్యేక చట్టం కోసం దీర్ఘకాలంగా పోరాటం సాగించామని తెలిపారు. ఇటీవల చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ స్వప్న హత్యతో ఉద్యమం మరింత ఉధృతమైందన్నారు. ఈ ఘటనకు నిరసనగా ర్యాలీలు, విధుల బహిష్కరణ, నిరాహార దీక్షలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, సురేందర్, గీతా వనజాక్షి, మాధురి, జైపాల్ మాట్లాడుతూ... కేబినెట్ ఈ బిల్లుకు ఆమోదం తెలపడం స్వాగతించదగిన నిర్ణయమని తెలిపారు. న్యాయవాదుల భద్రతకు ఇది కీలకమని అన్నారు. ఇంకా న్యాయవాదులు శ్రీనివాస్, చౌక్కంపేట రవీందర్ మాట్లాడుతూ... స్వప్న హత్య దురదృష్టకరమని, నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి బెయిల్ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొకరం నర్సిములు, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తలారి ప్రకాశం, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఐబీ, సీబీసీ హైదరాబాద్ ఏడీజీతో సమావేశమైన పీఐబీ భువనేశ్వర్ నేతృత్వంలోని మీడియా ప్రతినిధి బృందం

### -నాలుగు రోజుల మీడియా పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు చేరుకున్న పీఐబీ భువనేశ్వర్ నేతృత్వంలోని మీడియా ప్రతినిధి బృందం



హైదరాబాద్ అధికారిక మీడియా పర్యటనలో భాగంగా భువనేశ్వర్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) నేతృత్వంలోని మీడియా ప్రతినిధి బృందం.. హైదరాబాద్‌లోని పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీమతి శ్రుతి పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశం సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో భాగస్వామ్య వ్యూహాలకు ఉన్న ప్రాముఖ్యతను శ్రీమతి శ్రుతి పాటిల్ చెప్పారు. 2026 మార్చి 24 నుంచి మార్చి 27 వరకు జరగనున్న ఈ నాలుగు రోజుల మీడియా పర్యటనలో భువనేశ్వర్ నుంచి వచ్చిన 11 మంది సభ్యుల బృందం పాల్గొంటుంది. కేంద్ర ప్రభుత్వ కీలక కార్యక్రమాల గురించి పాత్రికేయులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు హైదరాబాద్‌లోని సాంస్కృతిక వైభవం, వారసత్వం, మౌలిక సదుపాయాల వృద్ధిని తెలియజేసే ఉద్దేశంతో ఈ పర్యటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌లోని ఎన్?ఐఈపీడీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసేబిలిటీస్), విద్యానగర్‌లోని ఎన్ఎస్‌టీఐ (నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) వంటి ప్రతిష్టాత్మక సంస్థల సందర్శనలు కూడా ఉన్నాయి. ఇవి సామర్థ్య పెంపు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారత కార్యక్రమాలపై లోతైన అవగాహనను కల్పిస్తాయి.

# నీటి యుద్ధాలు రాకముందే మేల్కొందాం

### -హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
### -జలవనరుల పరిరక్షణ అందరి బాధ్యత
### -నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ వేగవంతం
### -జేఎన్‌టీయూలో ఘనంగా వరల్డ్ వాటర్ డే వేడుకలు



**కూకట్‌పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు (ఆయిల్) కోసం యుద్ధాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు వచ్చే ప్రమాదం ఉందని, ఆ పరిస్థితి రాకముందే మనం మేల్కోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. సోమవారం జేఎన్‌టీయూలో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమేటిక్స్ – హైదరాబాద్ చాప్టర్, ఓపెన్ జియోస్పేషియల్ కన్సార్టియం సంయుక్తంగా నిర్వహించిన 'వరల్డ్ వాటర్ డే' ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పెరుగుతున్న జనాభా..మాయమవుతున్న చెరువులు..**

నగర జనాభా 2050 నాటికి 3 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్లుగా జలవనరులను కాపాడుకోవాలని రంగనాథ్ కోరారు. ఎన్ ఆర్ ఎస్ సీ డేటా ప్రకారం 1975 నుండి 2023 మధ్య కాలంలో నగరంలో 61% చెరువులు మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1300 చెరువుల్లో 700 పూర్తిగా కనుమరుగయ్యాయని, ఉన్న వాటిలో 60% కబ్జాకు గురయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో చేపట్టిన గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణలో భాగంగా.. మొదటి దశలో 6 చెరువులు, రెండో దశలో మరో 18 చెరువులను హైడ్రా ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

**కబ్జాలపై ఉక్కుపాదం**

గతంలో ఆక్రమణల తొలగింపు ఉత్తర్వులు కేవలం కాగితాలకే పరిమితమయ్యేవని, కానీ నేడు హైడ్రా క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. "మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ తొలగింపు ద్వారా 14 ఎకరాలకు కుంచించుకుపోయిన తమ్మిడికుంట చెరువును తిరిగి 29 ఎకరాలకు విస్తరించాం. దీనివల్ల అందరికీ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై స్పష్టమైన అవగాహన వచ్చింది. నేడు రియల్టర్లు ఆక్రమిత భూముల్లో నిర్మాణాలు చేయడానికి, ప్రజలు కొనుగోలు చేయడానికి భయపడుతున్నారంటే అది హైడ్రా చర్యల ఫలితమే" అని ఆయన పేర్కొన్నారు.

**పర్యావరణ హిత నగరం దిశగా**

బడా బాబుల ఆక్రమణల నుండి సుమారు 1350 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని, ప్యాట్నీ నాలా, అమీర్‌పేట వంటి ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి వరద ముప్పును తప్పించామని కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ వీసీ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ. జీవీ నరసింహారెడ్డి, జీపీబీఏఏఎస్ ఆర్ ఐ డైరెక్టర్ డా. కె. మృత్యుంజయ రెడ్డి, ప్రొఫెసర్లు టి. విజయలక్ష్మి, వి. హిమబిందు మాట్లాడుతూ తాగునీటి వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కబ్జాల తొలగింపు, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా చేస్తున్న సాహసోపేతమైన కృషిని వారు ఈ సందర్భంగా అభినందించారు.



# 25న హైదరాబాద్ వేదికగా న్యాకో సురక్ష సంకల్ప్ కార్యశాల

NACO
National AIDS Control Organisation
India's response to HIV & Sexually Transmitted Infections
Ministry of Health & Family Welfare, Government of India
www.naco.gov.in

**హైదరాబాద్ మార్చ్, 2024** జిల్లాస్థాయిలో హెచ్ఐవీ నియంత్రణ చర్యలు చేపడుతున్న న్యాకోజాతీయ హెచ్ఐవీ నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా స్థాయి కార్యాచరణను వేగవంతం చేసేందుకు భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(న్యాకో) రాష్ట్రాలతో మరింత అనుసంధానమై పని చేస్తోంది. ఇందులో భాగంగా 'సురక్ష సంకల్ప్ కార్యశాల' పేరుతో మార్చి 25న హైదరాబాద్‌లో వర్క్‌షాప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి న్యాకో అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షత వహిస్తారు. "మిషన్ ఎయిడ్స్ సురక్ష" అనే విస్తృత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యశాల జరుగుతోంది. సురక్ష సంకల్ప్ కార్యశాలల ద్వారా హెచ్ఐవీ ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో కార్యక్రమ అమలును బలోపేతానికి న్యాకో రాష్ట్రాలతో కలిసి పనిచేస్తోంది. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్యక్రమ నిర్వాహకులను, ప్రధాన భాగస్వాములను ఈ కార్యశాల ఏకతాటిపైకి చేర్చుతుంది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్లు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యారోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు పాల్గొంటారు. తెలంగాణలో హెచ్ఐవీ ప్రాబల్యం 0.41 శాతంగా ఉండటం, హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారి సంఖ్య 1,56,961 ఉన్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టితో కూడిన ఈ విధానం కింద ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా గుర్తించారు. కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, సిద్దిపేట, మెదక్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, సూర్యాపేట, పెద్దపల్లి, జనగాం, వికారాబాద్, కామారెడ్డి, హనుమకొండ, సంగారెడ్డి, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి సహా 19 ప్రాధాన్యత జిల్లాలను గుర్తించారు. ఈ జిల్లాల ప్రతినిధులు కార్యశాలలో పాల్గొని తమ జిల్లాల పురోగతిని వివరిస్తారు. కార్యక్రమ అమలులో సవాళ్లపై చర్చిస్తారు. సేవలను మరింత మెరుగ్గా అందజేసేందుకు లక్షిత వ్యూహాలను రూపొందిస్తారు. హెచ్ఐవీ నివారణతో పాటు, నిర్ధారణకు పరీక్షా సేవలను మరింత మెరుగ్గా అందుబాటులోకి తేవడం, చికిత్సతో అనుసంధానం, చికిత్స కొనసాగేలా చూడటం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించడంపై ప్రధాన దృష్టితో ఈ కార్యశాలలో చర్చలు జరుగుతాయి. జాతీయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయ చర్యలను చేపట్టడం ద్వారా ఈ కార్యశాలలు కార్యక్రమ అమలులో డేటా–ఆధారిత, వికేంద్రీకృత విధానాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ కార్యక్రమం జాతీయ హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల దిశగా పురోగతిని గణనీయంగా వేగవంతం చేస్తుందని, ప్రజారోగ్యానికి ముప్పుగా ఉన్న ఎయిడ్స్‌ను అంతం చేయాలనే భారతదేశ నిబద్ధతకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

# పిడుగుపాటుకు... ఆవు మృతి

### - లక్ష రూపాయల నష్టం... ప్రభుత్వం సహాయం కోరిన బాధితుడు

**చేవెళ్ల, మార్చి 24(ప్రజా జ్యోతి):** పిడుగు పాటుకు ఆవు మృతి చెందిన ఘటన పామేన 8 వ వార్డులో చోటుచేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు చెందిన ధవల్గారి ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద 4 ఆవులను చెట్టుకు కట్టి వేశారు. మంగళవారం సాయంత్రం పిడుగు పడి అందులో ఒక ఆవు మృతి చెందింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంలో పిడుగు పడినట్లు స్థానికులు తెలిపారు. రోజుకు సుమారు పది లీటర్ల పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఆవు విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరాడు.



# స్కౌట్స్, గైడ్స్‌తో విద్యార్థుల్లో క్రమశిక్షణ

**- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్**

**- చేవెళ్ల మోడల్ స్కూల్‌లో స్కౌట్స్, గైడ్స్ యూనిట్ ప్రారంభం**





**చేవెళ్ల, మార్చి 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు స్కౌట్స్, గైడ్స్ కార్యక్రమాలు కీలకమని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్, చేవెళ్లలో మంగళవారం స్కౌట్స్, గైడ్స్ యూనిట్‌ను సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్కౌట్స్, గైడ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందుతాయని తెలిపారు. ప్రస్తుతం చాలా మంది యువతలో ఆత్మవిశ్వాసం లోపిస్తున్నదని, ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం ద్వారా వారు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగగలరని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు సహ పాఠ్య కార్యకలాపాల్లోనూ పాల్గొనాలని, తల్లిదండ్రుల సూచనలు పాటించాలని సూచించారు.

**స్కౌట్ మాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ..**

పాఠశాల స్థాయిలో ఆరవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రవేశ, ప్రథమ, ద్వితీయ సోపాన పరీక్షలు నిర్వహించి, తృతీయ సోపానంలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని స్కౌట్ మాస్టర్ ఆంజనేయులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో రాజ్య పురస్కార్ శిక్షణకు ఎంపిక చేసి, అందులో విజయం సాధించిన వారికి రాష్ట్రపతి పురస్కార్ ప్రదానం చేస్తారని వివరించారు. విద్యార్థులకు బాల్యం నుంచే దేశభక్తి క్రమశిక్షణ సేవాభావం నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎంతో గాను కృషి చేస్తుందన్నారు. విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనే విధానం, మ్యాప్ చదవడం, డేరాలు వేయడం వంటి అంశాల్లో కూడా విద్యార్థులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఐక్యతే మహాబలం

**- మహానగరంలో రెడ్డి భవన్ 10 ఎకరాలలో కేటాయించాలి**

**- తెలంగాణ రాష్ట్రంలో ఒకే రెడ్డి సంఘం**

**- బద్ధూరి వెంకటేశ్వర రెడ్డి చైర్మన్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** నాగోల్ పరిధిలోని బండ్లగూడ పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో బద్ధూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన నూతన హడ్ హాక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రెడ్ల భవిష్యత్తు భద్రత ఆర్థిక రాజకీయ అసమానతలు ఎదురవుతున్న ఇబ్బందుల దృశ ఈరోజు అన్ని సంఘాలు కూడా ఏకవాక్య తీర్మానంతో ఒకే సంఘాన్ని రాష్ట్రంలో ఒకటే రెడ్డి సంఘం ఉండాలనే నినాదంతో అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ యొక్క సాహో సపేతమైన నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మకం. అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద రెడ్లకు పేదరెడ్డి విద్యార్థులకు మేమున్నామని ఈ కమిటీ ద్వారా ప్రతి ఒక్కరికి కూడా భవిష్యత్తు కోసం వారికి భరోసా ఇవ్వడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకవర్గంతో పాటు బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఆయా సామాజిక వర్గ ప్రజలకి రాష్ట్రస్థాయిలో ఏదైతే ప్రభుత్వాలు వారికి హైదరాబాద్ నడిబొడ్డున కుల భవనాలు నిర్మించిందో అదే విధంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ల కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. రానున్న రోజుల్లో సంక్షేమం కోసం ప్రభుత్వానికి మరియు పేద రెడ్లకు మధ్యలో వారధిగా ఉండి పేదరేడ్ల సంక్షేమానికి ముందు ఉంటామని కొత్తగా ఏర్పడిన కార్యవర్గం ఈ సందర్భంగా వారు అన్నారు . రాష్ట్ర అడ్ హాక్ కమిటీ చైర్మన్గా బద్ధూరి వెంకటేశ్వర రెడ్డి కన్వీనర్ గా బుట్టెంగారి మాధవరెడ్డి, కో కన్వీనర్లుగా నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి వసంత రెడ్డి నూకల పద్మ రెడ్డి గంగుల శ్రీలత రెడ్డి నందికొండ గీతరెడ్డి సభ్యులుగా ఎన్నేపల్లి లింగారెడ్డి ఎలిమినేటి సుమన్ రెడ్డి సలహా దారులగా ఏనుగు సంతోష్ రెడ్డి పిట్టా శ్రీనివస్ రెడ్డి గోపు జైపాల్ రెడ్డి నల్ల సంజీవరెడ్డి నావల్గా సత్య నారాయణరెడ్డి బొక్క భూపాల్ రెడ్డి బొబ్బిలి దామోదర్ రెడ్డి నియమించబడ్డారు

# చీపునుంతలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నిర్మాణం



**తలకొండపల్లి మార్చ్24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీనీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా మలే రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మిడతా శేఖర్, బీసీ సెల్ అధ్యక్షులుగా బత్తుల మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గోస్కె శ్రీశైలంలతో పాటు గ్రామంలోని 60మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన కమిటినీ ఎన్నుకున్నట్ల తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మలే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి ప్రథంలో ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం మన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యం, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే చీపునుంతల గ్రామ ప్రజలందరూ ఐక్యమాత్యంతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని వారు తెలియజేశారు. తమ అధ్యక్ష పదవికి సహకారం అందించిన నాయకులకు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, నాయకులు వెంకట్రాజీ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గ్రామ నాయకులు యువకులు తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి మార్చ్24 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ వాస్తవ్యులు వడ్డే పెంటయ్య యొక్క మామయ్య వడ్డే నాగయ్య వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముత్తాల నరసింహ బాధిత కుటుంబానికి రూ. 4వేల రూపాయలు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ రూ. 2వేల రూపాయలు మొత్తంగా రూ. 6 వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, హనుమాన్ దేవాలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, 6వ వార్డు మెంబర్ తిక్కల జంగయ్య, 7వ వార్డు మెంబర్ చంద్రకళ సుధాకర్, గ్రామ నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి, రాంపూర్ గ్రామ బిజెపి అధ్యక్షులు కటికల జంగయ్య, కాకి. వినోద్ తదితరులున్నారు.

## రెడ్డి సంఘం స్మశాన వాటిక అభివృద్ధి పనులు పూర్తి.

**శాంతి సాయిజెన్ శేఖర్**





**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి** 58 లక్షల రూపాయల వ్యయంతో నాచారం బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యుల తో కలిసి మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ స్మశాన వాటికను పర్యవేక్షించారు. ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉన్నచో తెలియజేయాలని ఆపనులకు కూడా ఎమ్మెల్యే తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని తెలియజేయడమైనది. రెడ్డి సంఘం స్మశాన వాటిక ఎన్నో సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అలాంటిది కార్పొరేటర్ గా ఉన్నప్పుడు శాంతి సాయిజెన్ శేఖర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధి చేసినందుకు రెడ్డి సంఘం నాయకులు కార్పొరేటర్ కు మరియు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్ రెడ్డి భూపాల్ రెడ్డి రమణారెడ్డి మోహన్ రెడ్డి శంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బైపాస్ పనులతో కిష్టాపూర్‌కు రాకపోకలు దెబ్బ

**- అండర్ పాస్ లేక గ్రామస్తుల ఆవేదన**

**- వర్షంతో బురదమయమైన రహదారి**



**చేవెళ్ల, మార్చి 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం నాంచేరి అనుబంధ గ్రామమైన కిష్టాపూర్ వద్ద జాతీయ రహదారి బైపాస్ పనులు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. బైపాస్ నిర్మాణంలో భాగంగా భారీగా మట్టి నింపడంతో గ్రామానికి వెళ్లే ఏకైక మార్గం దెబ్బతింది. మంగళవారం కురిసిన స్వల్ప వర్షానికే రహదారి బురదమయంగా మారి రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రోజువారీ కార్యకలాపాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అండర్‌పాస్ ఏర్పాటు చేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైంది. రాబోయే వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్‌పాస్ నిర్మాణం చేపట్టి గ్రామానికి సౌకర్యవంతమైన రహదారి కల్పించాలని కిష్టాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కుమారుని పేరుమీద సేవ చేయడం అభినందనీయం



**కేశంపేట మార్చి 24 (ప్రజా జ్యోతి)** మరణించిన కుమారుని పేరు మీద సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ఎంఈఓ చంద్రశేఖర్ అభినందనలు వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాజమోనివెంకటయ్య గౌడ్ కుమారుడు శశాంక్ గౌడ్ అమెరికాలో ఉంటూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీన ఆయన జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కుమారుని పేరు మీద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజయ్య గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు...

## వోల్టేజ్ సమస్యకు చెక్... 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

### -వెంటనే స్పందించిన కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ



**చేవెళ్ల, మార్చి 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించింది. వార్డు ప్రజల విజ్ఞప్తికి స్పందించిన కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ చొరవతో నూతనంగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా విద్యుత్ వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు కౌన్సిలర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను చేవెళ్ల విద్యుత్ శాఖ ఏఈ, ఏడి ఆధ్వర్యంలో ప్రారంభించారు. దీంతో వార్డు ప్రజలకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందనున్నది. సమస్యను తక్షణమే పరిష్కరించిన కౌన్సిలర్‌ను 3 వ వార్డు ప్రజలు అభినందిస్తూ "శభాష్ కౌన్సిలర్" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 28న ఘనంగా వారాహి సిల్వర్ జ్యువెలరీ ప్రారంభం




**సోమాజిగూడ,మార్చి24(ప్రజాజ్యోతి) :** వారాహి సిల్వర్ జ్యూవెలరీ ప్రీ-లాంచ్ కార్యక్రమాన్ని ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వారాహి సిల్వర్ జ్యువెలరీ ఫ్లాగ్‌షిప్ నూతన స్టోర్ ను మార్చి 28న వారాహి సిల్క్స్ ను ఘనంగా ప్రారంబించనున్నామని పేర్కొన్నారు. వారాహి సిల్వర్ జువెలరీ అధినేత మణిదీప్ మాట్లాడుతూ... ఈనెల 28న తమ వారాహి సిల్క్ బ్రాంచ్ మొదటి అంతస్తులో వారాహి సిల్వర్ జ్యువెలరీని ఘనంగా ప్రారంభిస్తున్నామన్నారు. సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ... బంగారం, వెండి ఆడపిల్లల నుంచి వేర్వేరుగా చూడలేమని, బంగారం అంటే అమ్మాయి, అమ్మాయి అంటే బంగారంలాగా అనుబంధం ఉంటుందన్నారు. వారాహి సిల్క్స్ వారు ఇంతకు ముందు ఆల్రెడీ నమ్మకాన్ని పొందారు.. ఇప్పుడు వారాహి సిల్వర్ జ్యువెలరీలో అడుగు పెడుతూ వాళ్ల నమ్మ కాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ జ్యువలరీ మార్కెట్లోకి రావడం అభినందనీయమన్నారు. కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లు... రూ. 1,50,000 కొనుగో లుపై: రూ. 50,000 వోచర్, గోల్డ్ అండ్ సిల్వర్ కాయిన్, రూ. 1,00,000 కొనుగోలు పై రూ. 30,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్, రూ. 50,000 కొనుగోలుపై రూ. 15,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్ ఉచితం. ఆఫర్ ఏప్రిల్ 12 వరకు వర్తిస్తుందన్నారు. మెగా లక్కీడ్రా ద్వారా కారు మరియు ఫ్రిజ్ గెలుచుకునే అవకాశం ఉంది ఈ లక్కీ డ్రా ఏప్రిల్ 30వ నిర్వహించబడుతుందన్నారు.

## తెల్ల కాగితాలపై సంతకాలు...

# దళిత రైతుల భూములపై దందా!

### -చేవెళ్ల ఆర్డీఓ, ఏసిపికి ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన రైతులు

### -విక్రాంత్ రెడ్డి, బలం రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలపై ఎస్సీ/ఎస్టీ చట్టం అమలు చేయాలంటూ డిమాండ్



**చేవెళ్ల మార్చి 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామంలో దళిత రైతుల భూముల ఆక్రమణ వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. పూర్వీకుల నుంచి సాగుచేస్తున్న భూములను మోసం చేసి ఆక్రమించుకున్నారని సుమారు 50 మంది ఎస్సీ (మాదిగ) రైతులు ఆరోపించారు. కుల దూషణలు, బెదిరింపులు, మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చోటుచేసుకున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల వివరాల ప్రకారం... ప్రొద్దుటూరు గ్రామంలోని సర్వే నంబర్లు 240, 241, 249లో ఉన్న సుమారు 24 ఎకరాల 39 గుంటల భూమిని సమ్మిట్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు చెందిన యెర్రం విక్రాంత్ రెడ్డి, బలం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు కుట్ర పన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ముందుగా రూ. 50 లక్షలు చెల్లిస్తామని చెప్పి ఒప్పందాలు చేసుకుని, అనంతరం డబ్బులు ఇవ్వకుండా భూములను స్వాధీనం చేసుకుని నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు.

**తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకుని మోసం**

దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న తమను నమ్మబలికి తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకుని మోసం చేశారని రైతులు తెలిపారు. చెల్లింపులు చేయకుండానే భూముల చుట్టూ ఫెన్సింగ్ వేసి, తమను పొలాల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. తమ జీవనాధారం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

**కుల దూషణలు... చట్టానికి విరుద్ధం**

2023 సెప్టెంబర్‌లో జరిగిన ఘటనలో బాధితులను ఉద్దేశించి బలం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర కుల దూషణలు చేశారని రైతులు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు.

**అధికారులకు ఫిర్యాదు**

ఈ వ్యవహారంపై చేవెళ్ల ఆర్డీఓ, ఏసీపీ, శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. యెర్రం విక్రాంత్ రెడ్డి, బలం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అక్రమ నిర్మాణాల ఆరోపణలు**

ఈ వ్యవహారంలో మరికొంతమంది వ్యక్తులు, సంస్థలు కూడా భాగస్వాములని రైతులు పేర్కొన్నారు. బన్సువాడ సుభాష్ రెడ్డి, దినేష్ రెడ్డి, విద్యాస్థలి ఎడ్యుకేషన్ డ ఇన్‌ఫ్రా, నిఖిలా కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్, కలిదిండి కృష్ణం రాజు, సనోబర్ బేగ్ తదితరులతో కలిసి భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరీ కుంటలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

### - రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కుంటలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను కుమ్మరి కుంట కాలనీ సభ్యుల అభ్యర్థన మేరకు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఏఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ని సాంక్షన్ చేయించడం జరిగింది తరచుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న కుమ్మరి కుంట కాలనీ సభ్యులు చెప్పిన వెంటనే కార్పొరేటర్ గీత ప్రవీణ్ ఏఈ ఎలక్ట్రికల్స్ తో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయించడం జరిగింది మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు అనంతరం వారు మాట్లాడుతూ ఇకపై నుండి కుమ్మరి కుంట లో లోవోల్టేజ్ సమస్య శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు. అదేవిధంగా రోడ్ కి అడ్డంగా ఉన్న రెండు ఎలక్ట్రికల్ పోల ను కూడా తొలగించాలని ఎలక్ట్రికల్ ఏఈ అభ్యర్థించడం జరిగింది. ఏఈ వెంటనే రోడ్డుకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ పొల్ లను కూడా తొలగిస్తామని అన్నారు. లో వోల్టేజ్ సమస్య నుంచి శాశ్వత పరిష్కారం కనుగొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను కుమ్మరి కుంట సభ్యులు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కుమ్మరి కుంట నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి , సదానంద్ చారి, భూపతి, రమేష్, నరేష్, సత్యనారాయణ, నరసింహా , లావణ్య, అన్నపూర్ణ, లలిత, యాద లక్ష్మి ,శ్యామ్, బంటి గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు

## రైతులకు రైతు భరోసా నిధులు వచ్చేలా చూడాలి

### సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్

### సర్పంచ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**యాచారం, మార్చి 24 (ప్రజాజ్యోతి):** రైతులకు రైతు భరోసా పథకం వర్తింపజేసేలా తద్వారా రైతుల భూములకు సంక్షేమ పథకాలు అమలయేలా చూడాలని తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మాసిటీకి సేకరించిన భూములు కాకుండా రైతుల పేర్ల మీద ఉన్న భూములకు రైతు భరోసా వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా పథకం వర్తించకపోవడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని వినతిలో విన్నవించారు. గత రెండేళ్లుగా రైతులకు రైతు భరోసా నిధులు రావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మాసిటీకి సేకరించిన భూములు కాకుండా రైతుల పేర్ల మీద ఉన్న భూములకు రైతు భరోసా వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం చెబుతున్న రైతులకు రైతు భరోసా విడుదల చేయకపోవడంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రైతులకు నష్టం వాటిల్లకుండా రైతు భరోసా వచ్చేలా చూడాలని కోరారు.



# ఉప్పల్ నియోజకవర్గంలో చెరువులకు మహర్దశ..!

**-రూ.102 కోట్లతో సుందరీకరణ, అభివృద్ధి పనులు**

**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి**

**- హెచ్‌ఎంటి పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**ఉప్పల్ మార్చ్ 24 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువులను రూ. 102 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. చెరువులలో అభివృద్ధితో పాటు సుందరీకరణ పనులను కూడా చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాచారం(హెచ్‌ఎంటీనగర్) చెరువును సందర్శించారు. నాచారం చెరువులో త్వరలోనే అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. రూ. 30 కోట్ల నిధులతో త్వరలోనే పనులు జరుగుతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో మొదటి విడతలో నాలుగు చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సైతం మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ఉప్పల్ నల్ల చెరువు రూ. 20 కోట్లు, నాచారం (హెచ్‌ఎంటీనగర్) చెరువు రూ. 30 కోట్లు, కాప్రా చెరువు రూ. 35 కోట్లు, రామంతాపూర్ పెద్ద చెరువు రూ. 17 కోట్ల చొప్పున నిధులొచ్చినట్టుగా తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ నల్లచెరువులో పనులను చేపట్టి తుది దశలో ఉన్నాయన్నారు. అతిత్వరలోనే నాచారం. మిగతా చెరువులలో పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు.

కార్యక్రమంలో హెచ్‌ఎంటి కాలనీ ప్రధాన కార్యదర్శి రామ కోటేశ్వరరావు రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, హెచ్‌ఆర్ మోహన్ ప్రకాష్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి భావన గౌడ్ మహేష్ యాదవ్, రమేష్ గౌడ్ నూతలకంటి రాజు, సంతోష్ రెడ్డి, రాజి రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకట్ రెడ్డి, వెంకట్ గౌడ్, తుంగ తిరుపతి, సూర్య యాదవ్, కేయూం జకీమ్, అబ్రహం,సి చిలకనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బజాజ్ జగన్ గౌడ్ ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు ముల్కాపల్లి రాజేష్ ముదిరాజ్ కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ బొట్టు రాజేష్ ,పల్లె రమేష్ గౌడ్, మంచాల రఘు ,రాధాకృష్ణ , శంకర్ ,గణేష్, కిరణ్ ,జగదీష్ ముదిరాజ్ ,తిరుపాటి జంగయ్య ,శ్రీరాములు, శ్రావణ్ ,డేవిడ్ ,రాము గౌడ్, అమరేశ్వరి ,సుశీలమ్మ ,గీత, సమత, సంతోష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# బుకింగ్ వ్యవస్థను సరిచేసి, సరఫరాను పెంచాలని ప్రజల ఆవేదన

**-గ్యాస్ కొరతతో ప్రజల ఇబ్బందులు పెరిగాయి**

**-గ్యాస్ కోసం గంటల తరబడి గాడింపులుబుక్ చేయాలంటే కావడం లేదని**

**-వినియోగదారుల ఆవేదన యెన్కెపల్లి మాల కుంట చెరువు కట్ట వద్ద బారులు తీరిన జనాలు**

**- తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**







**మొయినాబాద్: మార్చ్ 24 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గ్యాస్ కొరత తీవ్ర సమస్యగా మారింది. యెన్కెపల్లి ప్రాంతంలోని మాల కుంట చెరువు కట్ట దగ్గర గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి, గంటల తరబడి గాడింపులు చేస్తూ ఎదురు చూస్తున్నారు. ఉదయం నుంచే గ్యాస్ అతని కోసం ప్రజలు సాయంత్రం వరకు వేచి చూసి గ్యాస్ తీసుకొని వెళుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. గ్యాస్ బుక్ చేసుకోవాలంటే కూడా కావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుకింగ్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు, సరఫరా లోపాలు కలిసి ప్రజలకు మరింత ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దిగజారుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బుకింగ్ వ్యవస్థను సరిచేసి, సరఫరాను పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజల రోజువారీ జీవనం మరింత కష్టతరమవుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. మాజీ వార్డ్ సభ్యురాలు న్యాలటి శ్రీలత మాట్లాడుతూ, “గ్యాస్ బుక్ చేసుకోవాలంటే అవ్వడం లేదు. గ్యాస్ ధరలు పెరిగాయి. మా గ్రామానికి వచ్చే గ్యాస్ ఏజెంట్ సమయానికి ఇస్తారు కానీ, బుకింగ్ కావడం కష్టంగా మారింది” అని తెలిపారు. అల్లం లక్ష్మి అనే గృహిణి మాట్లాడుతూ, “గ్యాస్ కొరత ఉండడంతో చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాల్సి వస్తోంది. గ్యాస్ అయిపోయిన తర్వాత మళ్లీ ఎప్పుడు వస్తుందో తెలియక భయంగా ఉంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.

# సురేష్ నాయి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- అండగా ఉంటామని హామీ ఇచ్చిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు**



**మొయినాబాద్: మార్చ్ 24(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు సురేష్ ఇటీవల మరణించడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం తరఫున సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సురేష్ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తూ, వారికి తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి సందర్భాల్లో సంఘ సభ్యులు ఒకరికొకరు తోడ్పాటు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, వారికి అవసరమైన సహాయం అందించడం ద్వారా సంఘ ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాజు, నరసింహ, అప్పరెడ్డిగూడెం శీను, సుధాకర్, కనకమామిడి మంగళ శీను, మేడిపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు. సురేష్ మరణం సంఘానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ప్రార్థించారు.

## బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగ నాయకులు ముందస్తుగా అరెస్టులు



**తలకొండపల్లి మార్చ్24 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో అవినీతి అరాచకాల పాలన జాబ్ క్యాలెండర్,ఫీజు రియంబర్స్మెంట్లు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన రాష్ట్ర ప్రభుత్వంపై అసెంబ్లీ ముట్టడికై భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం తలకొండపల్లి మండల బిఆర్ఎస్ విద్యార్థి విభాగ నాయకులను పోలిసులు ముందస్తుగా అరెస్టులు చేసి రాణాకు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ విద్యార్థి విభాగ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత మాటలు మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను,విద్యార్థులను మోసగించి పాలనా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. అరెస్టయిన నాయకులలో తుమ్మ రమేష్,దుగ్గాపురం రవి,ఈటమోని వెంకటేష్,అశ్వ బాలరాజ్,లట్టుమల్ల ప్రశాంత్ తదితరులున్నారు.

## బోయినపల్లి శ్రీ రామ మందిరంలో ఘనంగా 68వ శ్రీ సీతారామ వసంత నవరాత్రోత్సవాలు



**బోయిన్ పల్లి, మార్చి 24. (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి కంసారి బజార్‌లోని శ్రీ రామ మందిరంలో 68వ శ్రీ సీతారామ వసంత నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం రాత్రి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం నుండి శ్రీ రామ నవమి వరకు ప్రతి రోజు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం శ్రీ రామ నవమి సందర్భంగా స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించబడుతుందని, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే మరుసటి రోజు స్వామివారి ఊరేగింపు నిర్వహించబడుతుందని, ఆదివారం రాత్రి శ్రీ రామ పట్టాభిషేకం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపన విద్యావతి గారు, ఆలయ కమిటీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి పీ. నాగరాజు, ఉపాధ్యక్షులు సంతోష్ శర్మ, ఖజాంచి దేవత మధు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి మార్చ్24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని బదునాపూర్ గ్రామానికి చెందిన తోటపల్లి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం పరమపదించారు. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం తమ ట్రస్ట్ ద్వారా రూ. 3వేల రూపాయలు అలాగే గ్రామ 12వ వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్ రూ. 2వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటిశ్వర్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,వార్డు సభ్యులు ఈటమోని వెంకటేష్,పోతుగంటి కుమార్,మాజీ వార్డు సభ్యులు నాయిని గణేష్ గౌడ్,రవి,దేవేందర్,ఆంజనేయులు,మల్లేష్,ముత్యాలు,జంగయ్య,చంద్రయ్య,కుమార్, లింగం,బాలకృష్ణ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించిన ఇసుక మాఫియా

## బషీరాబాద్ రక్షక వాహనాన్ని ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్




**బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అక్రమంగా దామర్ చెడ్, నంద్యా నాయక్ తాండ రెండు గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్‌లు అక్రమంగా తాండూర్ వైపు వెళుతుండగా కొర్వి చేడ్ గని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అడ్డుకునేందుకు ప్రయత్నించిన రక్షక వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ డీకొట్టిన సంఘటన మంగళవారం ఉదయం ఐదు గంటలకు చోటుచేసుకుంది. ఈ ఘటనలో రక్షక వాహనానికి ముందు భాగం నుగ్గు నుగ్గు కావడం జరిగింది. అదృష్టవషత్తు వాహనంలో ఉన్న ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, డ్రైవర్ కి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బషీరాబాద్ మండలంలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో అధికారులు నిర్లక్ష్య కారణంగా ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు హాగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని బషీరాబాద్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసుల వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ తో ఢీ కొట్టిన ట్రాక్టర్ యజమాని డ్రైవర్ల పై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు.

# వీధి కుక్క దాడిలో గాయపడిన చిన్నారికి ఉస్మానియాలో శస్త్రచికిత్స

## -పరామర్శించిన 13వ వార్డు కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ




**పరిగి, మార్చి 24 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణంలోని బిసి కాలనీలో నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సోమవారం జరిగిన ఈ ఘటనలో గాయపడిన చిన్నారికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చిన్నారికి శస్త్రచికిత్స జరుగుతుందని తెలుసుకున్న 13వ వార్డు కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మాట్లాడుతూ, చిన్నారి శరీరంపై కుక్క కరిచిన గాయాలు తీవ్రంగా ఉండటంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని డాక్టర్లు తెలిపారని అన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**కుల్కచర్ల మండలం మార్చి24 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెలికిచర్ల గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఉగాది ఉత్సవాలు పది రోజులుగా ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా నేడు ఉదయం స్వామి వారి హుండీ లెక్కించడం జరిగింది ఇందులో భాగంగా భక్తులు కానుక రూపంలో 2,50,468-/- ..అక్షరాల రెండు లక్షల యాభై వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలు కానుక రూపంలో వెలుబడినవి ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహ్నాధికారి.. జి. బాలనర్సయ్య చేర్మెన్ మైపాల్ రెడ్డి ఇనిస్పెక్టర్ ప్రణీత్ కుమార్. గ్రామ సర్పంచ్ శ్రీనయ్య.. ఉప సర్పంచ్ గోవర్ధనరెడ్డి. దేవాలయం అర్చకులు దశరథం.. పాండు శర్మ..కమిటీ సభ్యులు.. శ్రీ సాంబ శివాని సేవ సమితి సభ్యులు..దేవాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు.. భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పల్లె ప్రజల ఆరోగ్యంపై అవగాహన సదస్సులు

## -వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలి
## -స్థానిక పల్లె దవఖాన. యం ఎల్ హెచ్ పి కల్పన



**తాండూరు మార్చ్ 24 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా రూపొందించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్ సి డి స్క్రినింగ్ క్యాంప్ కార్యక్రమాన్ని స్థానిక పల్లె దవఖానా వైద్యురాలు యం ఎల్ హెచ్ పి కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అల్లాపూర్, చెంగోల్ గ్రామాలల్లోని 30 సంవత్సరాల పైబడిన ప్రజల్లో ఎదురయ్యే అనారోగ్య సమస్యలలో ముఖ్యంగా రక్త పోటు, మధు మే హం, మహిళాల్లో వచ్చే పలు రకాల క్యాన్సర్ రోగాలు, అలాగే నోటి ద్వారా వచ్చే జబ్బులపై గ్రామీణ ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగిందని స్థానిక పల్లె దవఖానా వైద్యురాలు చెప్పారు. అదేవిదంగా సంబంధించిన రోగులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులను సరఫరా చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ సర్పంచ్ వడ్డె చెన్నప్ప, ఉప శ్రీనివాస్,ఏ ఎన్ యం నర్మదా, ఆశ కార్యకర్తలు అనంత లక్ష్మి, నాగమణి, వెంకటమ్మ, గ్రామానికి చెందిన ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర నగర్ లో సిసి రోడ్డు పనులు

## -ప్రజలకిచ్చిన మాట ప్రకారమే సిసి రోడ్డు పనులు
## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నెనాగప్ప



**తాండూరు మార్చ్ 24 ప్రజా జ్యోతి:–** తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ శివారులోని బసవేశ్వర నగర్ లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా సిసి రోడ్డు నిర్మాణం పనులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి, రాజు రెడ్డి, మల్ రెడ్డిలతో కలిసి తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నే నాగప్ప సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం రోజు బసవేశ్వర్ నగర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఇట్టి పనులు బసవేశ్వర్ నగర్ లోని అంజయ్య ఇంటి నుంచి వాలి శ్రావణ్ కుమార్ ఇంటి వరకు నిర్మాణం పనులు చేయంతో పాటు శివాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ గ్రామ పెద్దలు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, పురుషోత్తం రెడ్డి, జన్నే రాములు, వడ్ల శంకర్ ,ఆంజనేయులు, చన్వీరయ్య స్వామి , మధుబాబు, బొట్టు పంతులు, తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్లో కేకేటి టీం విజయం, స్ట్రైక్ టీం రన్నరప్ స్థానం

## ట్రోఫీ అందజేసిన ఆర్బిఎల్ శ్రీనివాసరెడ్డి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో స్టేషన్ వెనుకల సిపిఎస్ స్కూల్ నందు వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం రోజు ఫైనల్ మ్యాచ్ ఉత్కటభరతంగా సాగి, ఫైనల్ మ్యాచ్లో కేకే టీం అద్భుత ప్రదర్శనతో విజయం సాధించి మొదటి బహుమతిని కైవాసం చేసుకుంది. స్ట్రైక్ టీం మంచి పోటీ ఇచ్చినప్పటికీ రెండవ స్థానంలో సరిపెట్టుకుంది. ఈ టోర్నమెంట్లో ఫైనల్ లో గెలుపొందిన కేకేటి టీంకు మొదటి బహుమతి ట్రోఫీ 25వేల రూపాయలు, రెండవ బహుమతి స్ట్రైక్ టీంకు టోఫీ 15000 రూపాయలు, అదనంగా ఆర్బిఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాసరెడ్డి ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 10000, సెకండ్ ప్రైజ్ గెలిచిన వారికి 5000 రూపాయలు నగదు ఆర్బిఎల్ బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కలిసి ట్రోఫీ నగదు రూపాయలు గెలుపొందిన టీములకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలి చెడు వ్యసనాలకు వెళ్లకుండా ఇటువంటి క్రీడల్లో నైపుణ్యాన్ని బయటికి తీసుకువస్తే వారికి మేము వెన్నంటూ ఉంటామని మా వంతు సహకారాలు ఎప్పుడు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అనుప్ ఆర్ఎంపి డాక్టర్ నర్సింలు, జగదీష్, మాణిక్ రావు ,నరేష్, రాము, షేక్ సైబన్, సేవ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా డీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌పై ఎస్పీ సమగ్ర తనిఖీ

**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 24(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ (డీఏఆర్) హెడ్ క్వార్టర్స్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి పనితీరు, విధులపై సమాచారం తెలుసుకున్నారు. హెడ్ క్వార్టర్స్‌లోని ఆర్మరీ, డ్యూటీ ఆఫీసర్స్ రూమ్, బీడీ టీమ్ రూమ్, ఆర్ఐ డీఎస్పీ కార్యాలయాలను సందర్శించి నిర్వహణపై సూచనలు చేశారు. అదనంగా పోలీస్ క్యాంటీన్, ఎంటీ సెక్షన్, గ్యాస్ గోదాం, వాటర్ ప్లాంట్ వంటి విభాగాలను కూడా తనిఖీ చేశారు. క్లూస్ టీమ్‌కు హోంశాఖ అందించిన ప్రత్యేక వాహనాన్ని పరిశీలించిన ఎస్పీ, దాని వినియోగంపై ఆరా తీశారు. వాటర్ ప్లాంట్ వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరీక్షించి, శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలని సూచించారు. డీఏఆర్ హెడ్ క్వార్టర్స్ జిల్లా భద్రతకు కీలకమని పేర్కొన్న ఎస్పీ, సిబ్బంది క్రమశిక్షణతో పాటు పరిశుభ్రతను పాటించాలని, వనరులను జాగ్రత్తగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్ సబ్ డివిజన్ లోని కేసుల పురోగతిపై సమీక్ష

### -నమోదైన కేసులపై ఆరా తీసిన డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య



**తాండూరు మార్చ్ 24 ప్రజా జ్యోతి :–** తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండల పరిధిలోని పోలిస్టేషయన్ల లో నమోదైన దొంగతనాల నియంత్రణ సాధించిన పురోగతిపై తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య సమీక్షించారు. తాండూరు సబ్ డివిజన్ లో ఇటీవల నమోదైన దొంగతనాలపై నమోదైన కేసులకు సంబందించి ఈ ఏడాది జనవరి నుండి ప్రస్తుతం నేటి వరకు నమోదైన కేసుల విషయం రివ్యూ చేశారు. ఇందులో మొత్తం 12 దొంగతనాలలో నమోదైన కేసులలో పగటిపూట జరిగిన దొంగతనాలు 2కాగా,రాత్రి వేళల్లో జరిగిన దొంగతనాలు 03, పశు వులను అపహరించిన కేసులు 02లో ప్రత్యేక దృష్టి పెట్టడం మూలంగా దొంగతనాలు 01, సాదారణ దొంగతనాలు 04 కేసులను గుర్తించడం జరిగిందన్నారు. దొంగతనంలో పట్టు బడిన నేరస్తుల ద్వారా మొత్తం రూ. 5 లక్షల నగదు ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 7 కేసులలో నేరస్తులను గుర్తించి, వారి నుంచి రూ 1లక్ష 83వేల రూపాయల విలువైన సొత్తును కూడ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు . మిగిలిన కేసులలో కూడా నిందితులను త్వరలోనే పట్టుకొని, చోరీకి గురైన మిగతా సొత్తును స్వాధీనం చేసుకునేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశామని డీఎస్పీ వెల్లడించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులకు కఠినమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.తాండూరు సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలను అరికట్టడానికి బ్ల్యూ కోర్ట్ , పెట్రో కార్స్, ఐడి పార్టీ, బీట్ డ్యూటీల ద్వారా పోలీస్ అధికారులు నిరంతరం ప్రత్యేక నిఘా పెడతామని చెప్పారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఒక నైట్ చెకింగ్ అధికారిని , సబ్ డివిజన్ చెకింగ్ అధికారులను కూడా నియమించి ఎప్పటికప్పుడు గస్తీ అధికారులను పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు.

# వికారాబాద్‌లో ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 24(ప్రజా జ్యోతి):** ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కాంప్లెక్స్‌లో టిబి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఐఏఎస్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. డి. స్వర్ణ కుమారి టిబి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టిబి రోగులకు యజ్ఞ ఫౌండేషన్ సహకారంతో పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ టిబి గాలి ద్వారా వ్యాపించే వ్యాధి అని, జ్వరం, దీర్ఘకాల దగ్గు, రక్తంతో దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. టిబి రోగులు 6–8 నెలల పాటు పూర్తి చికిత్స తీసుకోవాలని, కుటుంబ సభ్యులు కూడా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహావీర్ వైద్య కళాశాల విద్యార్థులు, బృంగి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు ఆగమైపోతున్న అన్నదాతలు



**బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో జీవన్గి ఇతర గ్రామాలలో మంగళవారం రోజు వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటుచేసుకుని భారీగా ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది ఈ అకాల వర్షాల కారణంగా జొన్న, తెల్ల కుసుమ, నీళ్ల కందులు వరి పంట, కమర్షియల్ పంటలు వేసుకున్న అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటలు కోత దశకు చేరుకున్న సమయంలో కురిసిన ఈ వర్షం వల్ల పంటలు నేల కూలిపోవడం నీటిలో మునిగిపోవడం వంటి నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో అన్నదాతలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పంట నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి బాధిత రైతులకు సహాయం అందించాలని కోరుతున్నారు.



## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఆత్మీయ వీడ్కోలు

**– వికారాబాద్ ప్రతినిధి, మార్చి 28(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బదిలీ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వక్తలు కలెక్టర్ సేవలను ప్రశంసిస్తూ, వారి నాయకత్వంలో జిల్లా లో సాధించిన అభివృద్ధిని కొనియాడారు. ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనలో ఆయన కృషి విశేషమని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, ప్రతీక్ జైన్ సేవలను అభినందించి, అందరి సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేసిన అనుభవం సంతృప్తికరమని, ప్రజలు, అధికారుల సహకారం వల్లే విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాతో పాటు పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

### -రెడ్డి ఘనపూర్ సర్పంచ్ బసంత్





**బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి** గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని రెడ్డి ఘనపూర్ గ్రామ సర్పంచ్ బసంత్ పిలుపునిచ్చారు. ఒక ప్రకటనలో సర్పంచ్ మాట్లాడుతూ రెడ్డి గణపురం గ్రామంలో మంగళవారం రోజు హై వోల్టేజ్ ప్రాబ్లం వల్ల కొత్తగా బుడ్డిలు ట్రాన్స్ఫారం, కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి శుభ్రత త్రాగునీరు రహదారులు మొదలైన వాటి అంశంలో గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, లైన్మెన్ సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### - వారం రోజుల్లో 13 కేసులు నమోదు



**ప్రతినిధి, మార్చి24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ అధికారులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఇన్స్పెక్టర్ ఎస్.కే. అన్వర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గత వారం రోజుల్లో 13 కేసులు నమోదు అయ్యాయి. యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ట్రాక్టర్లు, కరణ్‌కోట్ వద్ద కలప రవాణా చేస్తున్న ఒక లారీని సీజ్ చేశారు. అలాగే నవాబ్‌పేట్ పరిధిలో ఎర్రమట్టి అక్రమ రవాణాకు ఉపయోగించిన 3 లారీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో రాత్రింబవళ్లు తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద రవాణాపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు జనవరిలో 22, ఫిబ్రవరిలో 9, మార్చిలో 20 కేసులు నమోదై మొత్తం 51 కేసులు నమోదు అయ్యాయి. శాంతి భద్రతలతో పాటు సహజ వనరుల సంరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

### - కక్షిదారుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 24(ప్రజా జ్యోతి):** మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారు లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పిలుపునిచ్చారు. ఈ వేదిక ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీతో త్వరగా, సులభంగా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ట్రాఫిక్ చలానాలు, చిన్న క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను లోక్ అదాలత్‌లో స్నేహపూర్వకంగా ముగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో సమయం, ఖర్చు రెండూ ఆదా కావడంతో పాటు కోర్టుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గుతాయని వివరించారు. కావున పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.